# తెలంగాణలో కాంగ్రెస్ గూండారాజ్

రాష్ట్ర రాజధానిలో పట్టపగలు..మిట్ట మధ్యాహ్నం హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండామూకలు విధ్వంసం సృష్టించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, తన అనుచరులతో కలిసి కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని నివాసం నుంచి కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి ఇంటికి భారీ కాన్వాయ్‌తో 8 జంక్షన్లలో ట్రాఫిక్ సిగ్నళ్లను దాటుకుని వెళ్లారు. గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి గేట్లు దుంకి చొచ్చుకెళ్లి రాళ్లు, టమాటాలు, కోడిగుడ్లతో దాడి చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటి అద్దాలు ధ్వంసం చేసి, పూలకుండీలను పగులకొట్టారు. పక్కా ప్రణాళికతో కర్రలు, కత్తులతో వీరంగం చేశారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గృహనిర్బంధంలో ఉన్నా.. ఇంటి చుట్టూ పోలీసులు భారీగా మోహరించినా ఎమ్మెల్యే గాంధీ, అనుచరుల గూండాగిరి మాత్రం ఆగలేదు. మాటల్లో చెప్పలేని బూతుపురాణంతో ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ చేసిన అరాచకం అంతాఇంతా కాదు. హుజురాబాద్ నుంచి నా నియోజకవర్గానికి బతుకొచ్చినవ్ కొడుకా.. అంటూ విద్వేషపూరిత వ్యాఖ్యలతో రెచ్చగొట్టారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుమారుడు పృథ్వీ, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసుల సమక్షంలోనే పక్కా ప్రణాళికతో దాడి చేశారు.

దాడి విషయాన్ని తెలుసుకుని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, సబితారెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు తదితరులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సైబరాబాద్ కమిషనర్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన నిర్వహించారు. పోలీసులు వారిని బలవంతంగా లాక్కెళ్లి రంగారెడ్డి జిల్లా కేశంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వాహనాన్ని బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు అడ్డుకొని నిరసన తెలిపారు.

## • కౌశిక్ ఇంటిపై కాంగ్రెస్ మూక దాడి



కొండాపూర్‌లోని కొల్లా లగ్జరియా విల్లాలో ఉన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసంలోనికి చొచ్చుకెళ్తున్న కాంగ్రెస్ మూకలు

## • ఇంటి గేట్లు దుంకి, బద్దలు కొట్టి



## • పూల కుండీలతో విధ్వంసం



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి గేట్లు దుంకుతూ ఇంట్లోకి చొరబడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు, పక్కన పూలకుండీలను విసిరి ఇంటి అద్దాలను ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ మూకలు

## • దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబాటు



గృహనిర్బంధంలో ఉన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి చేయడానికి దౌర్జన్యంగా చొరబడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## • ఇదీ రౌడీయిజం స్వరూపం



పోలీసుల సమక్షంలోనే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కోడిగుడ్లు, టమాటాలు, రాళ్లు రువ్వుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## • ఇంటి అద్దాలు బద్దలు



కాంగ్రెస్ కార్యకర్తల రాళ్లదాడిలో పూర్తిగా ధ్వంసమైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి అద్దాలు

## • కౌశిక్‌కు బీఆర్ఎస్ నేతల సంఘీభావం



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి సంఘీభావం తెలుపుతున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటిగోపీనాథ్, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, పల్లారాజేశ్వర్‌రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి తదితరులు

## కాంగ్రెస్‌పై తొడ కొట్టిన కౌశిక్



తన నివాసంలో తొడకొట్టి సవాల్ విసురుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

## • కేశంపేటలో అడ్డుకున్న కార్యకర్తలు



రంగారెడ్డి జిల్లా కేశంపేట పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులను తరలిస్తున్న పోలీసుల వాహనాన్ని అడ్డుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు

## • పోలీస్ కమిషనరేట్‌కు తరలిన బీఆర్ఎస్ దళం




ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు

## • అరెస్టు చేసి.. సిటీ బయటకు





పోలీస్ వాహనంలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, హరీశ్‌రావు





ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పోలీస్‌స్టేషన్లలో రాచమర్యాదలపై తన సెల్‌లో వీడియో చూపిస్తున్న మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, చిత్రంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, పక్కన పోలీసులు అరెస్టు చేస్తుండగా మీడియాతో మాట్లాడుతున్న సబితారెడ్డి

## • తలకొండపల్లిలో తిరగబడ్డ ప్రజలు



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో బీఆర్ఎస్ నాయకులను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకొని నిరసన తెలుపుతున్న కార్యకర్తలను లాక్కెళ్తున్న పోలీసులు

## • మమ్మల్ని ఎందుకు పట్టుకొచ్చారో చెప్పండి



కేశంపేట పోలీస్‌స్టేషన్‌లో కూర్చున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, వాసుదేవరెడ్డి తదితరులు

